# అమ్మవారికి అ`ధర్మ'కర్తలు

జొన్నవాడలో వెలసిన శ్రీకామాక్షి తాయి అమ్మవారి సొత్తు అవినీతి పరులకు నైవేద్యంగా మారింది. ఇటీవల బయటపడ్డ చీరల దొంగతనం, మొన్న నానిరకం పనులు, నేడు ఏకంగా అమ్మవారికి చెందిన పాత బిల్డింగ్ సామాన్లు అక్రమ అమ్మకం పండవి చెప్పుకొంటూపోతే జొన్నవాడలో కామాక్షితాయికి చెందిన సొత్తు తరిగిపోతుంది. దాదాపు 100 సంవత్సరాల క్రితం చెన్నంగారి నరసయ్య పేరు మీద భక్తుల సౌకర్యార్థం ఒక బిల్డింగ్‌ను ఆయన బంధువులు కట్టించగా, ప్రస్తుతం ఈ భవనం

## జిల్లావార్తలు

షుగర్ ఫ్యాక్టరీ ఛైర్మన్ సామంతు సుబ్బారెడ్డి ఆధీనంలో వుంది. ఈ భవనాన్ని ఇటీవల షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం కొరకు పగుల కొట్టేశారు. అంతవరకు బాగానే వుంది. పగుల గొట్టిన బిల్డింగ్ నుంచి దాదాపు లక్ష రూపాయల విలువ చేసే రంగూన్ టేకును పాలక మండలి 15వేలకే నెల్లూరుకు చెందిన ఒక వ్యక్తికి అమ్మి బాగా లాభపడ్డారు. అసలు ఆలయానికి చెందిన ఆస్తులను ఆలయ అధికారికి, ఎండోమెంట్ కమీషనరుకి తెలుపకుండా పడగొట్టడం ఒక తప్పు అయితే, అందులో వచ్చిన కలపను వేలం పాట నిర్వహించకుండా వేరే వారికి అమ్మే హక్కు పాలకమండలికి లేదు. ఈ వ్యవహారంలో కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి అనుచరులకు బాగా లంచాలు ముట్టినట్లు సమాచారం. అంతే కాకుండా కలప అమ్మిన మొత్తం 15వేలు అమ్మవారి ఖాతాలో ఇంకా జమచేయలేదు. అవి ఎవరి దగ్గర వున్నాయో కామాక్షితాయికే తెలియాలి. గతంలో కూడా దేవస్థానానికి చెందిన అమ్మవారి సొత్తు 20వేలు ఒక ధర్మకర్త వాడుకొని ఇంకా దేవస్థానానికి జమ చేయలేదు. ఇలా అమ్మవారి సొత్తును వంతుల వారీగా తినమని కోవూరు ఎమ్మెల్యే ఆదేశించారా అన్న సందేహం కలుగక మానదు. ఏది ఏమైనా జిల్లా కలెక్టర్ జొన్నవాడలో జరుగుతున్న అవినీతి నైవేద్యాల పంపకాలపై దృష్టి సారించాల్సిన అవసరం వుంది.

### ఆత్మకూరులో అగ్నిప్రమాదం

ఆత్మకూరులో మంగళవారంలో తెల్లవారుఝామున సంభవించిన అగ్నిప్రమాదంలో ఆరిళ్లు కాలిపోయాయి. ఇంటి యజమానులు కట్టుబట్టలతో ప్రాణాలు కాపాడుకోగలిగారు. ఈ ప్రమాదం మూలంగా ఐదు లక్షల రూపాయల ఆస్తి నష్టం వాటిల్లినట్లు అధికారులు అంచనా వేశారు. ఈ ప్రమాదానికి రెండు రకాల కారణాలు వినవస్తున్నాయి. ఆత్మకూరులో మస్తాన్‌సాహెబ్ అనే వ్యక్తి గత కొన్నాళ్లుగా ఎటువంటి లైసెన్సు లేకుండా టపాసులు తయారు చేస్తున్నాడు. మంగళవారం సాయంత్రం మస్తాన్‌సాహెబ్ కుమారుడు రఫీ తండ్రితో గొడవపడ్డాడు. తండ్రి మీద కోపంతో ఇంటికి నిప్పంటించాడని కొందరంటున్నారు. ప్రమాదవశాత్తు టపాసులు పేలిపోయాయని మరికొందరంటున్నారు. తెల్లవారుజామున గ్రామంలో పెద్ద శబ్దం రావడంతో గ్రామస్తులంతా హడలిపోయారు. ఊరు మొత్తం ప్రమాద స్థలి చేరుకొన్నా, ప్రక్కనే వున్న ఖాజాసాహెబ్, ఖాదర్‌మస్తాన్, దస్తగిరి, అక్రం కరిముల్లా, జక్రయ్యల ఇళ్లను కాలకుండా ఆపలేక పోయారు. ఖాదర్ మస్తాన్ తన కుమార్తె పెళ్లికి చేయించి పెట్టిన బంగారు నగలు మంటల్లో కరిగిపోవడంతో కన్నీరు మున్నీరు కావడం చూసిన వారి హృదయం ద్రవించింది. సంఘటనా స్థలాన్ని బుధవారం ఆత్మకూరు ఎమ్మెల్యే బొల్లినేని కృష్ణయ్య, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సుందరరామిరెడ్డి సందర్శించారు. వెయ్యేసి రూపాయల చొప్పున స్వంతంగా వీరికి ఆర్థిక సహాయం చేశారు. ప్రమాదానికి కారకునిగా మస్తాన్‌సాహెబ్‌పై ఆత్మకూరు పోలీసులు కేసు నమోదు చేశారు.

### పాజిటివ్ పవర్ ఇస్తాం!

రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ ఉత్పాదకతను పెంచి నిరంతరం నాణ్యమైన కరెంట్ ఇచ్చేందుకు కృషి చేస్తూందని రాష్ట్ర సమాచార మంత్రి సోమిరెడ్డి

కొరవ 11వ పేజీలో



బీజింగ్‌లో జరిగిన షుగర్ డాక్టర్ల అంతర్జాతీయ సదస్సులో ప్రపంచ ప్రఖ్యాత డాక్టర్లు లిఫిటెరే, అల్బర్టి, జానిటుల్లిలతో నెల్లూరు షుగర్ డాక్టర్ అనిల్‌కుమార్‌రెడ్డి


# నీరు - మీరుకు 50కోట్లు

ఈ నెల 6తేది నుంచి ప్రారంభమైన నాలుగో విడత నీరు-మీరు కార్యక్రమంలో జిల్లాలో 50కోట్ల రూపాయలతో వివిధ అభివృద్ధి పనులు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకొన్నట్లు రాష్ట్ర సమాచార శాఖ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి పేర్కొన్నారు. పొదలకూరు

### సోమిరెడ్డి

శివాలయంలో లక్షా యాభై వేల రూపాయల వ్యయంతో నిర్మించిన భక్తుల విశ్రాంతి మండపానికి సోమవారం ఆయన ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ ఈ పనులను ఈ నెలాఖరులోగా పూర్తి చేసేందుకు ఆదేశాలు జారీ చేశామన్నారు. నెల్లూరు - రాపూరు రోడ్డు కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం కారణంగా ఆగిపోయిందని, ఈ రోడ్డు నిర్మాణానికి మళ్లీ అదనంగా నిధులు మంజూరు చేయించానన్నారు. పొదలకూరులో మధ్యలో ఆగిపోయిన షాదీ మంజిల్ నిర్మాణాన్ని పూర్తి చేయిస్తానని, మంచినీటి ఎద్దడి తొలగించేందుకు అదనంగా మరో వాటర్ ట్యాంకును నిర్మించను ప్రయత్నిస్తానని చెప్పారు. జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఎల్లసిరి శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ పదవులు వచ్చినా రాకున్నా, ఒకే పార్టీలో కొనసాగాలని, మాజీ మండలాధ్యక్షుడు రావుల అంకయ్యగౌడ్ తమ పార్టీలోనే వుంటూ బిసి నాయకునిగా మంచి గుర్తింపు పొందాలని కోరారు. వివిధ శాఖల అధికారులు, దేశం నాయకులు ఈ సభలో పాల్గొన్నారు.


శ్రీరస్తు! శ్లో॥ ఆదిలక్ష్మీ సమేతాయ వాంఛితార్థ ప్రదాయినే!
మహాశిల గిరీశాయ శ్రీ నృసింహాయ మంగళం!! శుభమస్తు!!



## శ్రీ పెనుశిల లక్ష్మీ నరసింహస్వామివారి దేవస్థానము

పెంచలకోన క్షేత్రము, రాపూరు మండలం,
నెల్లూరు జిల్లా. ఫోన్: (08621) 81604, 81605

### బ్రహ్మోత్సవ ఆహ్వానము

తేది 23.5.2002గురువారం నుండి తేది 27.5.2002 సోమవారం వరకు అత్యంత వైభవముగా జరుగును.

పెంచలకోన క్షేత్రము నందు స్వయంభువుగా వెలసి భక్తుల ఇలవేల్పు, ఆరాధ్యదైవముగా వెలుగొందుచున్న శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహస్వామివారికి పంచాహ్నికముగా, పాంచరాత్ర ఆగమోక్త విధానముగా బ్రహ్మోత్సవ కార్యక్రమములు అత్యంత వైభవముగా జరుగును. కావున ప్రియభక్తాగ్రేసరు లెల్లరు పెంచలకోనక్షేత్రమునకు విచ్చేసి శ్రీవార్లను, అమ్మవార్లను దర్శించి తీర్థప్రసాదములు స్వీకరించగోరుచున్నాము.

### ముఖ్యఉత్సవ వివరములు

తేది 24.5.2002 శుక్రవారం హనుమంతసేవ
తేది 25.5.2002 శనివారం గరుడసేవ (శ్రీనృసింహజయంతి)
తేది 26.5.2002 ఆదివారం ఉదయం కళ్యాణము, సాయంత్రం రథోత్సవం

సదా మీసేవలో....

### ధర్మకర్తలమండలి

శ్రీమతి నువ్వుల భారతి, ఛైర్‌పర్సన్
శ్రీ నూతలపాటి సుబ్బరామానాయుడు, ధర్మకర్త
శ్రీ ఉండేల వెంకట నరసారెడ్డి, ధర్మకర్త
శ్రీ కొమ్మి పిచ్చయ్యనాయుడు, ధర్మకర్త
శ్రీ అట్లా లక్ష్మణరెడ్డి, ధర్మకర్త
శ్రీమతి గణపతిరెడ్డి మల్లేశ్వరమ్మ, ధర్మకర్త
శ్రీ ఉమ్మారెడ్డి రమణారెడ్డి, ధర్మకర్త
శ్రీ సూరిపాక వెంకటయ్య, ధర్మకర్త


భక్తజనవిధేయుడు
రావి కృష్ణమోహన్‌రావు, B.Sc
సహాయ కమీషనరు మరియు కార్యనిర్వహణ అధికారి

**గమనిక:** అన్ని దానముల కన్నా అన్నదానం మిన్న. దూరప్రాంతముల నుండి వచ్చు భక్తులకు భోజన సౌకర్యం కల్పించుటకై అన్నదాన పథకమునకు భూరి విరాళములిచ్చి సహకరించ ప్రార్థన. (రూ. 1116/-లు ఆపైన)

**M.P.C., Bi.P.C.లలో ప్రథమ స్థానాలు మావే... ద్వితీయ స్థానాలు మావే...**

# ఒకే బ్రాంచి నుండి సాధించిన ఘనత రత్నం విద్యాసంస్థ కనబరచిన ఆధిక్యత

## M.P.C.



**State 1st Marks 984**

**K.RUSSELL** H.No.5167436



**State 2nd Marks 983**

R.Venkatesh H.No.5167512



**State 2nd Marks 983**

B.Deepthi H.No.5169020



**State 7th Marks 978**


V.V. Reddy H.No.5171107



**State 9th Marks 976**

Jilani Basha H.No.5170595

## Bi.P.C.



**State 1st Marks 977**

**M.V.R. RAKESH** H.No.5170851



**State 2nd Marks 973**

T.V. Madhurima H.No.5167619



**State 4th Marks 970**

D.Nishita H.No.5168779



**State 7th Marks 966**

Uday Bhaskar H.No.5171027



**State 8th Marks 965**

H.Usha Rani H.No.5170945



**State 9th Marks 964**

Veena Sravanthi, H.No.5167006,

| 900 మార్కులు పైన సాధించిన మా విద్యార్థులు | |
|---|---|
| **M.P.C.** | **200** |
| **Bi.P.C.** | **84** |

**M.P.C., Bi.P.C.**లలో **State 1st & 2nd** మార్కులతో పాటు **11** స్టేట్ ర్యాంకులు ఒకే బ్రాంచి నుంచి సాధించి విద్యారంగంలో మరెవరికి దక్కని విజయాన్ని సొంతం చేసుకున్న రత్నం విద్యా సంస్థ.

జూనియర్ ఇంటర్ అడ్మిషన్లకు అప్లికేషన్‌లు ఇవ్వడం ప్రారంభమైనవి

సీనియర్ ఇంటర్ అడ్మిషన్లు మెరిట్ ఆధారముగా పరిగణించబడును

**K. V. RATNAM** Managing Director **K. VENUGOPAL** Director

# రత్నం విద్యాసంస్థలు

హరనాథపురం, నెల్లూరు-3.
ఫోన్స్ : 336767, 321818, 321347.

